# కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

**ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**కేతేపల్లి, నకిరేకల్లో ఎన్నికల ప్రచారం**



కేతేపల్లి: రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్

కేతేపల్లి, నవంబర్ 16 : ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మి మోసపోవద్దని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ కోరారు. నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా

కేతేపల్లి,తుంగతుర్తి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నన్ని రోజులు అభివృద్ధిని చేపట్టని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయమాటలతో నేడు ప్రజల ముందుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ దింపుడుగల్లం ఆశలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 3 గంటల విద్యుత్‌తో వ్యవసాయం చేయాలని మాట్లాడిన రేవంత్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పూటకోమాట మాట్లాడుతూ మతిలేని వాడిలా మారాడన్నారు. రాజకీయ లబ్ధికోసం తమ్ముడిని వేరే పార్టీకి పంపిన నీచమైన సంస్కృతి వెంకట్‌రెడ్డిదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని తెలిపారు.ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

### నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం

ఐదేండ్లుగా నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణం ఉందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఎలాంటి అక్రమ కేసులు లేకుండా లా అండ్ ఆర్డర్‌లో వ్యత్యాసాలు లేని పాలనను ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. నాలుగున్నరేండ్లుగా పార్టీని వాడుకొని నేడు ఇతర పార్టీల వైపు వెళ్లిన వారి వైఖరి తెలిసి వందల మంది యువకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఇన్నాళ్లు పార్టీ పేరు చెప్పుకొని పార్టీని బలహీనపర్చేందుకు ప్రయత్నించిన వ్యక్తులకు త్వరలో జరుగబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఉద్యమ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ అండతో భారీ మెజార్టీని తీసుకురావాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి చిముట వెంకన్నయాదవ్, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, తుంగతుర్తి సర్పంచ్ కొండా సరితాసైదులుగౌడ్, కేతేపల్లి ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్నయాదవ్, సర్పంచులు, బచ్చు జానకీరాములు, కె.శ్రవణ్, జె.వెంకట్‌రెడ్డి, నాయకులు గోలి వేణు మాధవరెడ్డి, చల్ల కృష్ణారెడ్డి, బంటు మహేందర్, మాందాసు విజయరాణి, డి.లక్ష్మణ్‌యాదవ్, పలువురు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

### మరోసారి ఆశీర్వదిస్తే నకిరేకల్‌ను మరింత అభివృద్ధి చేస్తా

నకిరేకల్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదిస్తే నకిరేకల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నకిరేకల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కోరారు. నకిరేకల్‌మున్సిపాలిటీ పరిధిలోని 17, 18, 19, 20 వ వార్డుల్లో గురువారం ఇంటింటికీ కలియ తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని తెలియజేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్ పట్టణాన్ని రూ.150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నానని, పట్టణ ప్రజల కోసం రూ.32 కోట్లతో 100 పడకల ఆస్పత్రి తీసుకొచ్చానని, రూ.26 కోట్లతో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డివైడర్లు ఏర్పాటు చేయిస్తున్నానన్నారు. గత ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో లేని పథకాలను కూడా సీఎం కేసీఆర్ అమలుచేశాడని, మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్, నలగాటి ప్రసన్నరాజ్, చెరుకు లక్ష్మి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్లు పల్లె విజయ్, చౌగోని రాములమ్మ సైదులు, వార్డు ఇన్‌చార్జిలు మురారిశెట్టి కృష్ణమూర్తి, నడికుడి వెంకటేశ్వర్లు, రావిరాల మల్లయ్య, రాచకొండ వెంకన్న, కొండ జానయ్య గౌడ్, రాచకొండ శ్రవణ్, కొండ శ్రీను, దైద పరమేశ్ పాల్గొన్నారు.

### సాయిబాబా ఆలయంలో పూజలు

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తేరటుపల్లి హన్మంతు, ఆలయ బాధ్యుడు ఇమ్మడి వెంకటేశ్వర్లు, రంగా వెంకటేశ్వర్లు, కూనూరు సంజయ్‌దాసు, జమాండ్ల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



కేతేపల్లి : రోడ్‌షోకు హాజరైన హాజరైన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు

## 20న సీఎం బహిరంగసభను విజయవంతం చేయాలి

● జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

కట్టంగూర్, నవంబర్ 16 : ఈ నెల 20న నకిరేకల్‌లో నిర్వహించే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి కోరారు. కట్టంగూర్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి. సంక్షేమం రెండు కండ్ల లాగ సమపాలలో అందిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. సంక్షేమ పథకాలు అన్ని కూడా కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరు సీఎం అవుతరో వారికే గ్యారంటీ లేదని, వారు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. 30న జరిగే ఎన్నికలు మనందరి తల రాతను మార్చేవని అందుకు నకిరేకల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారీటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ తరాల బలరాములు, పీసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు చౌగోని జనార్దన్, కట్టంగూర్ టౌన్ ఎన్నికల ఇన్‌చార్జి పెద్ది బాలనర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు బొల్లెద్దు యాదయ్య, నోముల వెంకటేశ్వర్లు, మేకల రమేశ్, మునుగోటి ఉత్తరయ్య, శ్రీపాద రామకృష్ణ, పొడిచేటి సైదులు, నర్సింహ, కన్నయ్య, అంజయ్య పాల్గొన్నారు.

## అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు : డీసీపీ రాజేశ్ చంద్ర

రామన్నపేట, నవంబర్16 : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని డీసీపీ రాజేశ్ చంద్ర తెలిపారు. మండలంలోని ఇంద్రపాలనగరం, వెల్లంకి గ్రామాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గురువారం ఆయన సందర్శించి వసతులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రౌడీ షీటర్లను, పాత నేరస్తులను బైండ్‌వర్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట చౌటుప్పల్ ఏసీపీ మొగలయ్య, సీఐ మో తీరాం, ఎస్ఐ లక్ష్మయ్య ఉన్నారు.

## ఎమ్మెల్యే కిశోర్ మరోసారి ఆశీర్వదించండి : గాదరి కమల



శాలిగౌరారం : ఇస్త్రీ చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీమణి కమల

శాలిగౌరారం, నవంబర్ 16: తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మరోసారి ఆశీర్వదించాలని ఆయన సతీమణి కమల కోరారు. మండలంలోని ఊట్కూర్, శాలిగౌరారం గ్రామాల్లో గురువారం మహిళలతో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప, గడపకూ తిరుగుతూ బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మామిడి తేజస్వి, వైస్ ఎంపీపీ కందుల అనిత, మాజీ జడ్పీటీసీ అయితగోని సునీతావెంకన్నగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కట్టా లక్ష్మీవెంకట్‌రెడ్డి, సర్పంచులు బట్ట హరిత, వేల్పుల స్వప్న, జయమ్మ, ఎంపీటీసీలు జోగు సైదమ్మ, దాసరి ప్రమీల, వలిశెట్టి చంద్రకళ, రమణ ఉన్నారు. వల్లాల గ్రామానికి చెందిన గుండ్లపెల్లి రవీందర్ దంపతులు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సతీమణి కమలకు సారె పెట్టి స్వాగతం పలికారు.

# ఎమ్మెల్యే చిరుమర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలి

● బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం



నార్కట్‌పల్లి : వెంకటేశ్వర్లబావిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ నరేందర్‌రెడ్డి



రామన్నపేట : వెల్లంకిలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



నకిరేకల్ : మర్రూర్ గ్రామంలో ఓట్లు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్

నార్కట్‌పల్లి, నవంబర్ 16 : 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను కారు గుర్తు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. మండలంలోని వెంకటేశ్వర్లబావి గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడిస్వామి, నాయకులు గంటా వెంకన్న, నర్సింరెడ్డి, మురళి పాల్గొన్నారు.

### రామన్నపేటలో..

రామన్నపేట : మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు స్వచ్ఛందంగా ఇంటింటికీ తిరుగుతూ కారుగుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని ప్రచార నిర్వహించారు. వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పిల్లాయిపల్లి కాల్వ ద్వారా చెరువులను నింపిన ఘనత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ కా ర్యదర్శి పిట్ట మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షురాలు గంజి బాలమణి, నకిరేకంటి అశోక్, ఎడ్ల నరేందర్‌రెడ్డి, కర్రె రమేశ్, పర్నె మాధవరెడ్డి, రవ్వ ఇస్తారి, ఈసం ప్రభాకర్‌రెడ్డి, తలారి నర్సింహ, తలారి స్వామి, జినుక శేఖర్, కర్రె రాజు, గుని దినేశ్, ఎడ్ల రాంచంద్రారెడ్డి ఉన్నారు.

### చిరుమర్తి గెలుపు అభివృద్ధికి మలుపు

నకిరేకల్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు కావాలని జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చిరుమర్తి లింగయ్య గెలిపించాలని కోరుతూ గురువారం నకిరేకల్ మండలం మర్రూర్ గ్రామంలో గడగడపకూ తిరిగి మ్యానిఫెస్టో అంశాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, మండల యూత్ అధ్యక్షుడు పేర్ల కృష్ణకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకూరి గోపి, వార్డు సభ్యులు పుట్ట శైలజ, సీనియర్ నాయకులు మహ్మద్, జనార్దన్, శ్రీను, నగేశ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.